నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

గురువారం 5 అక్టోబర్ 2023
THURSDAY, OCTOBER 5, 2023



బాలానగర్ నర్సాపూర్ చౌరస్తాలో ట్రాఫిక్ కష్టాలు తీర్చిన ఫ్లైఓవర్



## 7 ప్రాంతాల్లో.. 17,676 మందికి..

నేడు డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీ

లబ్ధిదారులకు పత్రాలు అందజేయనున్న మంత్రులు

9



**కారెక్కిన నందికంటి** ప్రగతిభవన్‌లో బుధవారం మేడ్చల్ డీసీసీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్‌కు కండువా కప్పి బీఆర్‌ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్, చిత్రంలో ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, నవీన్‌కుమార్

12

## అభివృద్ధిలో కల్పవల్లి కూకట్‌పల్లి

పదేండ్లలో మారిన రూపురేఖలు

వేల కోట్లతో ట్రాఫిక్‌కు విముక్తి

పార్కులు, క్రీడా ప్రాంగణాలు

పేదలందరికీ సంక్షేమ ఫలాలు

నేడు ప్రగతి నివేదిక సభ

హాజరుకానున్న మంత్రి కేటీఆర్

10

# 88,73,991

## జీహెచ్‌ఎంసీ వ్యాప్తంగా ఓటర్ల సంఖ్య

సెంటర్ స్ప్రెడ్‌లో..

అత్యధికంగా శేరిలింగంపల్లిలో 6,98,133 మంది..

అత్యల్పంగా చార్మినార్‌లో 2,24,074 ఓటర్లు

మహిళలు 42,82,795, పురుషులు 45,88,976

తుది ఓటరు జాబితా విడుదల చేసిన ఎన్నికల సంఘం




**గ్రేటర్‌లో** ఓటర్ల సంఖ్య మొత్తం 88,73,991లక్షలకు చేరింది. బుధవారం ఎన్నికల సంఘం ఓటర్ల తుది జాబితాను విడుదల చేసింది. మొత్తం 24 నియోజకవర్గాల పరిధిలో పురుషులు 45,88,976 మంది ఉండగా, మహిళలు 42,82,795మంది, ఇతరులు 2220 మంది ఉన్నారు. అత్యధికంగా శేరిలింగంపల్లిలో 6,98,133 మంది ఓటర్లు ఉండగా, 2, 24,074 ఓటర్లతో చార్మినార్ అత్యల్పంగా నిలిచింది.

**- సిటీబ్యూరో, అక్టోబర్ 4 (నమస్తే తెలంగాణ)**

చెక్ యువర్ ఓట్ ▶ https://voters.eci.gov.in www.ceotelangana.nic.in



రాజేంద్రనగర్ పరిధిలోని నర్కూడ గ్రామంలో మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

## ఆనందోత్సాహం

### పండుగ వాతావరణంలో బతుకమ్మ చీరల పంపిణీ

సిటీబ్యూరో, అక్టోబర్ 4 (నమస్తే తెలంగాణ) : ఆనందోత్సాహాల నడుమ బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం బుధవారం ప్రారంభమైంది. తొలిరోజు జూబ్లీహిల్స్‌లోని ఎర్రగడ్డ, వెంగళ్‌రావునగర్, యూసుఫ్‌గూడ డివిజన్‌లలో ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, అంబర్‌పేటలోని ఏకే ఫంక్షన్‌హాల్‌లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, సీతాఫల్‌మండి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్, ఫలక్‌నుమాలో హుండా బజార్ ప్రభుత్వ పాఠశాలలో ఎమ్మెల్యే మొజాంఖాన్ ఆడపడుచులకు చీరలను పంపిణీ చేశారు.

## సూపరో.. సూపరు

సంప్రదాయ చీరకట్టులో తళుక్కున మెరిసిన సినీ నటి కృతిశెట్టి బుధవారం ఉప్పల్‌లో సీఎంఆర్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవంలో ఇలా సందడి చేసింది.

12



# మారమ్మ మార్గం చూపింది

### రోడ్డు విస్తరణకు దారినిచ్చిన దేవాలయం

చార్మినార్, అక్టోబర్ 4 : రహదారి విస్తరణ కష్టాలకు ఓ ఆలయం పరిష్కారం చూపింది. జూ పార్క్ నుంచి ఆరాంఘర్ క్రాస్ రోడ్డు వరకు నిర్మిస్తున్న ఫ్లైఓవర్ పనులు చకచకా జరుగుతున్నాయి. అయితే తాడ్‌బన్ సమీపంలోని మోచీ కాలనీ వద్ద వెలిసిన దండు మారమ్మ దేవాలయం రోడ్డు విస్తరణలో భాగంగా ఫ్లై ఓవర్ కింద వస్తున్నట్లు బస్తీ దేవాలయ కమిటీ సభ్యులు, జీహెచ్‌ఎంసీ, ప్రాజెక్ట్ అధికారులు గుర్తించారు. దీంతో ఆలయాన్ని మరో ప్రాంతానికి తరలించడానికి అధికారులు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం ఆలయం ఉన్న 90 గజాల స్థలానికి అదనంగా 145 గజాల స్థలంతోపాటు ఆలయ నిర్మాణానికి దేవాదాయశాఖ నుంచి రూ. 67 లక్షలు అందిస్తామని అధికారులు ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులకు తెలియజేశారు. అందరి అంగీకారంతో రెండు నెలల్లో ఆలయాన్ని మరో చోట నిర్మిస్తామని దేవాదాయశాఖ డిప్యూటీ ఈవో బాలాజీ తెలిపారు. కొత్త ఆలయం వస్తున్నందున రోడ్డు విస్తరణకు పూర్తిగా సహకరిస్తామని ఆలయ కమిటీ సభ్యులు ఆర్. ధన్‌రాజ్, పెరుగు శ్రీనివాస్, సింధి స్వామి, స్థానికులు తెలిపారు.



దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్మించనున్న దండు మారమ్మ దేవాలయ నమూనా